క్లుప్తంగా

ముమ్మరంగా ఆరోగ్య సర్వే



హెల్త్ సర్వేలో వైద్య సిబ్బంది

నందవరం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా ఆదివారం వైద్య సిబ్బంది నంద వరం మండల కేంద్రంలో సర్వే నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులు, సాధారణ వ్యాధులు, బీపీ, మధుమేహంతో బాధపడుతున్న రోగులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరా నికి హాజరై మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచిస్తూ టోకెన్లు అందజేసినట్లు వైద్యాధికారిణి సౌజన్యలత పేర్కొన్నారు.

ఈ-కేవైసీ 75 శాతం పూర్తి

మద్దికెర: మండలంలోని 8 రెవెన్యూ గ్రామా లలో ఇప్పటివరకు 75 శాతం ఈ-కేవైసీ పూర్తి చేసినట్లు ఏఓ రవి ఆదివారం తెలిపారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ మండలంలో 10,456 మంది రైతులకు గాను 7,586 మంది ఈ-కేవైసీ చేయించుకున్నట్లు తెలిపారు. మిగి లిన వారు నేడు గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు. లేకపోతే ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలు పంట నష్ట పరిహారం, పం టల బీమా, సబ్సిడీ యంత్రాలు, వ్యవసాయ పరికరాలు మంజూరు కావన్నారు. ఈకేవైసీ చేయించుకునేందుకు వెంటనే వ్యవసాయాధి కారులను సంప్రదించాలన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి



కలుగొట్లలో జెండావిష్కరణ చేస్తున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవసహాయం

ఎమ్మిగనూరురూరల్: దళితుల సమస్యల పరి ష్కార వేదికగా కేవీపీఎస్ పనిచేస్తుందని ఆ సమితి జిల్లా అధ్యక్షుడు దేవసహాయం పేర్కొ న్నారు. కేవీపీఎస్ ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మం డల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో కులవివక్ష ఉండేదని, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగేదని చెప్పారు. వీటికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించి విజయం సాధించినట్లు చెప్పారు. దళితుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తునే ఉంటామని పేర్కొన్నారు. నాయకులు సుమల అంటోని, సుమల రాజు, కలుగోట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో కుక్కల దాడిలో గాయపడ్డ సుఫియాన్ అనే బాలుడికి మెరుగైన చికిత్స కోసం స్థానిక కోర్ట్ బార్ అసోసియేషన్ ఆర్థిక కార్యదర్శి మురళీకృష్ణ, న్యాయవాది దామోద ర్‌రెడ్డి, సేవా స్తంభ్ జిల్లా ఉపాధ్యక్షులు షఫీవుల్లా ఆదివారం బాలుడి తండ్రి మహమ్మద్ షారుక్‌కు ఆర్థిక సహాయం అందజే శారు. అలాగే పట్టణంలో కుక్కల బెడద నివా రించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

ఉన్నత చదువుకు తోడ్పాటు



ఆర్థిక సాయం అందిస్తున్న పి.మురళీధర్ రెడ్డి

పత్తికొండ రూరల్: పత్తికొండలో నివాసం ఉం టున్న పి.చాంద్‌బీ, పెద్దయ్య దంపతుల కుమార్తె షబానాభాను ఉన్నత చదువుల కోసం సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.మురళీధర్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు. షబానా అనంతపురం జిల్లా రెడ్డిపల్లిలో అగ్రికల్చర్ డిప్లొమా రెండో సంవ త్సరం చదువుతోంది. పెద్దయ్య రెండేళ్ల క్రిం దట అనారోగ్యంతో మృతి చెందాడు. వారి ఆర్థిక స్థితిని తెలుసుకున్న మురళీధర్ రెడ్డి ఆది వారం స్థానిక సేవాదళ్ కార్యాలయంలో విద్యా ర్థిని మెస్ బిల్ కోసం రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

మహిళలు అర్థికాభివృద్ధి సాధించాలి

మద్దికెర: మహిళలకు ఆదాయం పెరిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ అనిత, సర్పంచ్ సుహాసిని అన్నారు. ఆది వారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నీతిఆయోగ్‌లో భాగం గా స్వచ్ఛసంకల్ప కార్యక్రమంలో మహి ళా విభాగానికి చెందిన జీవనోపాదులు, పేదరికం నుంచి బయటపడడానికి మార్గాలు అనే అంశం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ రకాలు స్టాల్స్ ఏర్పాటు చేసి మిల్లెట్స్ ఉత్పత్తులను ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ మహిళలు పొదుపు రుణాలు సది నియోగం చేసుకొని వ్యాపారాలు విస్తరించుకో వాలని సూచించారు. గతంలో కన్నా ప్రస్తుతం అనేక రకాలుగా రుణాలు అందిస్తున్నారని వివ రించారు. పొదుపు మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండటౌన్: బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూత అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. ఆదివారం పత్తికొండలో రూ.4 లక్షలు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. హోసూరు గ్రామానికి చెందిన హరి జన బజారి భార్య శ్రీదేవి విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. అలాగే నలకదొడ్డి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త తలారి మస్తాన్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఎమ్మెల్యే చొరవతో వీరి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం మంజూరైంది. బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆదివారం చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అటికె లగుండు బాబురెడ్డి, నలకదొడ్డి గుజ్జుల కృష్ణ, తలారి మస్తాన్, బనగాని శ్రీనివాసులు, నెట్టేకల్లు పాల్గొన్నారు.

సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ



ఉప్పర్లపల్లిలో పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఉప సర్పంచ్ రామాంజి

తుగ్గలి: రైతు సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉప సర్పంచ్ రామాంజి నేయులు అన్నారు. ఆదివారం ఉప్పర్లపల్లి రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ పప్పుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోనే ఆర్‌బీకేలు ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు వ్యవసాయానికి సంబంధించిన అన్ని సేవలు అంది స్తోందన్నారు. 40 శాతం రాయితీతో ప్రభుత్వం అం దిస్తున్న నాణ్యమైన సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఈ-క్రాప్ చేయించుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. ఎంపీఈవో నాగరాజు ఉన్నారు.

డ్రైనేజీలో పేరుకుపోయిన పూడిక



కడమకుంట్లలో డ్రైనేజీలో పూడిక

తుగ్గలి: మండల పరి ధిలోని కడమకుంట్లలో ప్రధాన రహదారి పక్క నున్న డ్రైనేజీలో పూడిక పేరుకుపోయి మురుగు నీరు ముందుకు పారడం లేదు. దీంతో మురుగు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లు తోంది. దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలు తున్నాయన్నాని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆశాజనకంగా మిరప పైర్లు



సంగాల సమీపంలో సాగు చేసిన మిరప పంట

కృష్ణగిరి: కృష్ణగిరి మండలంలో బోరు, బావుల కిం ద ఈ ఏడాది రైతులు అత్యధికంగా మిరప పంటను సాగుచేశారు. గతేడాది బ్యాడిగ, డీలక్స్ రకాల పం టలకు అధిక ధర పలికింది. దీంతో ఈ ఏడాది సం గాల, ఆగవేళి, చుంచుఎర్రగుడి, పెనుమాడ, ఎరుకలచెర్వు తదితర గ్రామాల్లో బ్యాడిగ రకం పం టను దాదాపుగా 1,200 ఎకరాల్లో సాగు చేపట్టారు. ఈ పంట సాగుకు అత్యధికంగా ఎకరాకు రూ.70 వేల వరకు పెట్టుబడి ఖర్చులు వస్తున్నా రైతులు ఈ పంటవైపే మొగ్గు చూపారు. ఎకరానికి 15 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. గతేడాది మార్కెట్‌లో క్వింటం రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు అమ్ముడుపోవడంతో చాలా మంది రైతులు ఎర్ర బంగారంతో సిరులు కురిపించారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాధార పంట దెబ్బతినగా నీటి సౌకర్యం ఉన్న రైతులు అదే ఆశతో మిరప పంట సాగు చేశారు. ప్రస్తుతం పంట ఏపుగా పెరిగిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

దేవాలయానికి స్థలం విరాళం



విరాళం పత్రాలను అందజేస్తున్న భక్తుడు రంగస్వామి

మద్దికెర: మండలపరిధిలోని పెరవలి గ్రామంలో ప్రసిద్ధి చెందిన రంగనాథ స్వామి ఆలయానికి అదే గ్రామానికి చెందిన ఈడిగ రంగస్వామి అనే భక్తుడు రెండున్నర సెంట్ల స్థలాన్ని విరాళం ఇచ్చారు. ఇం దుకు సంబంధించిన పత్రాలను ఆదివారం ఆలయ చైర్మన్ దస్తగిరిగౌడ్, ఈఓ చంద్రశేఖర్ రెడ్డికి అందజే శారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని వారు కోరారు. సభ్యులు లక్ష్మిరెడ్డిలు పాల్గొన్నారు.

అలరించిన 'భువన విజయం'



నాటక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులతో ప్రిన్సిపాల్ డాక్టర్ జయం శ్రీనివాసగుప్త

ఎమ్మిగనూరురూరల్: విద్యార్థినులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జయం శ్రీనివాసగుప్త సూచించారు. మండల పరి ధిలోని బనవాసి ఏపీ గురుకుల జూనియర్ కాలేజీలో శనివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు భువన విజయం నాటక ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భూమండలంలో రాజనీతి పరిపాలనతో తనకం టూ కీర్తిప్రతిష్టలు సంపాదించుకున్న రాజు శ్రీకృష్ణదే వరాయులు అన్నారు. ఆయన ఆస్థాన కవులు, అష్టదిగ్గజాల పాత్రలను అవలీలగా పోషించి రక్తిక ట్టించిన విద్యార్థినులను అభినందించారు. ఈ నాటకం ద్వారా విద్యార్థినుల్లోని కళా నైపుణ్యాలు బయటకు వచ్చాయని చెప్పారు. శ్రీకృష్ణదేవరా యులుగా (కృష్ణప్రియ), మంత్రి తిమ్మరుసుగా(మ హలక్ష్మీ), తాతాచార్యులుగా (సునీత), అల్లసాని పెద్దనగా (చాందిని), పింగళి సూరనగా (పవిత్ర), తెనాలి రామకృష్ణుడిగా (చరిత), ధూర్జటిగా (శృ తి), భట్టుమూర్తిగా (శ్రావణి), ముక్క తిమ్మనగా (అక్షర), దుల్లనగా (సంధ్య), రామభద్రుడుగా (నందిని), నరసకవిగా (సుజిత), అనామకుడిగా (హేమలత), రాజనర్తకీమణులుగా (దివ్య, లుధియా, దీప, సాయిరుచిత), వంగమాగదులుగా (తేజస్విని, లావణ్య, సంధ్య), భటులుగా(తేజస్వి) నిల ప్రదర్శన అకట్టుకుంది. అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

నందవరం: మండల కేంద్రంలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' ఉంటుందని ఎంపీడీఓ దశరథ రామయ్య పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి స్థానిక సచివాలయం -1, సచివాలయం-2 పరిధిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పర్యటించనున్నట్లు తెలిపారు. వివిధ మండల శాఖాధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలం టీర్లు హాజరు కావాల్సిందిగా ఆదేశించారు.

నేటి వైద్య శిబిరాల షెడ్యూల్

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని చెన్నాపురం గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఉంటుందని ఎంపీడీఓ బంగారమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యులు అందించే వైద్య సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

తుగ్గలి: మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైస్ ఎంపీపీ మల్లికార్జు నరెడ్డి తెలిపారు.

వెల్దుర్తి: మండల పరిధిలోని సూదేపల్లెలో సోమ వారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వ హించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావ్ తెలిపారు.

ఆలూరు రూరల్: మండలంలోని కురుకుంద గ్రామ సచివాలయంలో సోమవారం వైద్య శిబిరం నిర్వ హించనున్నట్లు ఎంపీడీఓ అల్లబకాష్ తెలిపారు.

కామ్రేడ్ వెంకట రామిరెడ్డికి నివాళి




వెంకటరామిరెడ్డి (ఫైల్)

దేవనకొండ: తెర్నెకల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్, సీపీఎం శ్రేయోభిలాషి కామ్రేడ్ వెంకటరా మిరెడ్డి మృతి పట్ల దేవనకొండ మండల సీపీఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం సీపీఎం జిల్లా నాయకులు బి.వీ రశేఖర్, మండల నాయకులు రాఘవరెడ్డి, శ్రీరా ములు, బజారి పరమేష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ వెంకటరామిరెడ్డి లెక్చరర్‌గా పని చేస్తూనే 1970 డిసెంబర్‌లో తిరువనంతపరంలో జరిగిన ఎస్ఎఫ్ఐ వ్యవస్థాపక సమా వేశంలో కర్నూలు జిల్లా నుం చి పాల్గొన్న విద్యార్థి ప్రతిని ధుల బృందానికి నాయ కత్వం వహించారన్నారు. ఆయన సేవలు మరువలేని వన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నాయకులు మహబూబ్‌బాషా, అశోక్, యూసుఫ్, సూరి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

■ చిత్రం.. నయనానందకరం



అనురాగాల అమ్మతో చిన్నారి చిత్రం



జాతీయ పక్షి నెమలి చిత్రం



పొలం పనుల్లో భార్యభర్తల చిత్రం



కలువలతో నిండిన సెలయేరు, వంతెన చిత్రం

సెలయేటి గలగలలు.. పక్షుల కిల కిల రావాలు.. పరిఢవిల్లే పచ్చ దనం.. పొలం పనుల్లో పల్లెజనం.. ప్రకృతి సోయగాలకు కేరాఫ్. పల్లె, ప్రకృతి పట్నం నడిచొచ్చినట్టు కళాఖండాలు శ్రీమఠంలో ఆక ట్టుకుంటున్నాయి. భక్తులకు ప్రకృ తి, పల్లె అందాలతో తియ్యని అను భూతిని పంచుతున్నాయి. ప్రముఖ రాఘవేంద్రస్వామి మఠం, వసతి నిలయాల ప్రహరీలు, గోడలపై గీసిన చిత్రాలు మనసులను దోచుకుంటున్నాయి. అన్నపూర్ణ భోజనశాల, ఎస్‌వీబీ, పద్మనా భతీర్థ, దక్షిణ భాగంలోని శ్రీమఠం ప్రహరీలపై వన్యప్రాణులు, పల్లె అందాలు, ప్రకృతి సోయగాల చిత్రాలు చిత్రీకరించారు. ఈ సుం దర దృశ్యాలు భక్తజన కోటికి నయ నానందాన్ని పంచుతున్నాయి.

– మంత్రాలయం

అనాథ చిన్నారులకు ఆర్థిక సాయం

హాలహర్వి: మండలంలోని బాపురం గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులు పూజ, గణేష్‌కు ఆదివారం బాపురం గ్రామ అంబేడ్కర్ సంఘం సభ్యులు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారు మాట్లాడుతూ చిన్న వయసుల్లోనే తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరమన్నారు. మున్ముందు వారి చదువుకు ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

10 మందిపై కేసు నమోదు

ఆదోనిఅర్బన్: పట్టణంలోని ఎమ్మిగనూరు రోడ్డులో గ్రానైట్ దుకాణదారుడు అశోక్‌పై దాడి చేసిన పది మందిపై కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ నర సింహరాజు ఆదివారం తెలిపారు. గ్రానైట్ బండలు తక్కువ ధరకే అమ్ముతున్నాడని ఎమ్మిగనూరు రోడ్డులోని గ్రానైట్ దుకాణ యజమాని అశోక్‌పై అదే వ్యాపారం చేస్తున్న వడ్డె మల్లి, మార్కండేయ, ఆసిఫ్, హుసేన్, మురళితో పాటు మరో ఐదుగురు దాడి చేశారన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మార్గం సుగమం

ఆస్పరి: మండలంలోని నగరూరు గ్రామానికి వెళ్లే రోడ్డు వాహనాల రాకపోకలకు సౌకర్యంగా మారిం ది. గతంలో ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడేవారు. 20 ఏళ్ల క్రితం వేసిన రోడ్డు కావడంతో గుంతలు పడి రాక పోకలు సాగించేందుకు ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడేవారు. అలాగే వాహనాలు పాడ య్యేవి. టీడీపీ హయాంలో గ్రామస్తులు రోడ్డు సమ స్యను ఎన్నో సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నగరూ రులో మంత్రి గుమ్మనూరు జయరాం పర్యటిం చారు. సమస్యను జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, సర్పంచ్ సావిత్రమ్మ, గ్రామస్తులు మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి తారు రోడ్డు నిర్మాణం కోసం రూ.45 లక్షలు మంజూరు చేయిం చారు. 3 కిలో మీటర్లు దూరం వరకు తారు రోడ్డు వేసినట్లు ఏఈ యమునప్ప తెలిపారు. మార్గం సుగమం కావడంతో ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



నాడు - నగరూరు గ్రామానికి వెళ్లే రోడ్డు దుస్థితి,



నేడు - రాకపోకలకు సౌకర్యంగా ఉన్న తారు రోడ్డు

ఎల్లార్తి ఉరుసుకు చురుగ్గా ఏర్పాట్లు

హొళగుంద: మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దర్గన్న, ఎస్కే గిరి ఆదివారం దర్గా రోడ్డును బాగు చేయించారు. పొక్లెయినర్, ట్రాక్టర్లు పెట్టి గ్రావెల్‌తో గుంతలను పూడ్చి చదును చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఎల్లార్తి షేక్షావలి, షాషావలి ఉరుసు ఉన్నందున భక్తుల సౌకర్యార్థం పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. అలాగే వీధి లైట్లు, తాగునీటి వసతి ఇతర సదుపాయాలను కల్పిస్తారని, గ్రామంలో పారిశుద్ధ్యం లోపించ కుండా చెత్తా చెదారం తొలగిస్తున్నట్లు చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి, సౌకర్యాలతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



నిందితుడిని అరెస్టు చూపుతున్న ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది

ఆస్పరి: ఆస్పరి నుంచి నల్లగుట్టయ్య స్వామి ఆల యానికి వెళ్లే దారిలో ఆదివారం రూ.1.50 లక్షలు విలువ చేసే కర్ణాటక మద్యం స్వాధీనం చేసు కున్నట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ చెప్పిన వివరాల మేరకు.. హొళగుందకు చెందిన నాగరా జుతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో 32 బాక్సుల్లో 3072 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను గొనెగండ్ల మండలం బీ.అగ్ర హారం గ్రామానికి తీసుకెళ్తుండగా దాడి చేసి స్వా దీనం చేసుకున్నామన్నారు. బొలెరో వాహనాన్ని సీజ్ చేసి నిందితుడు నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ చెప్పారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని చెప్పారు.

వేదావతి పనులు ప్రారంభించాలి

హాలహర్వి: వేదావతి ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా ప్రజాప్రతి నిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ధనుంజయ, సీఐటీయూ మండల కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు మండలం లోని నిట్రవట్టి, బిలేహాల్, హాలహర్వి గ్రామాల్లో పర్యటించారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో విడుదల చేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వేదావతి ప్రాజెక్టులో భూములు కోల్పోయే రైతు లకు న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాం డ్ చేశారు. భూములు, ఇళ్లు కోల్పోయే బిలేహాల్ రైతులకు 2013 భూసేకరణ చట్టం వర్తింపజే యాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని స్పష్టం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి గురువులతో గోవర్ధనగిరి జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

వెల్దుర్తి: మండల పరిధిలోని గోవర్ధనగిరి జెడ్పీ హైస్కూల్‌లో 2004-05 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆత్మీయం గా సాగింది. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా తాము చదివిన పాఠశాలలో తిరిగి కలుసుకుని ఒకరినొకరు పలకరించుకుంటూ క్షేమ సమాచారాలతో ఆహ్లాదం గా గడిపారు. తమకు చదువు చెప్పిన గురువులైన విజయలక్ష్మి, అనురాధ, రమాదేవి, శ్రీనివాసులు, లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర్లు, కలాం, సురేశ్‌లను సమ్మే ళనానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించి ఆశీస్సులు పొందారు. ఆరోగ్యంగా, సుఖ, సంతోషాలతో జీవిం చాలంటూ గురువులు వారిని దీవించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

దేవనకొండ: ఆంధ్రప్రదేశ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవనకొండ మండలంలోని ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మానంలో ఎఫ్ఆర్ హైస్కూల్‌కు చెందిన షబానాబేగం, కె.వీర ప్రకాష్, సరస్వతీ విద్యానికేతన్ యూపీ పాఠశాలకు చెందిన ఎస్.నజీర్‌అహ్మద్, జ్ఞానసుధ, యూపీ స్కూల్‌కు చెందిన జ్ఞానేశ్వర్, భారతి, యూపీ స్కూల్‌కు చెందిన నజీర్‌బాష, శ్రీజ్యోతి టాలెంట్ యూపీ స్కూల్‌కు చెందిన షణ్ముఖపావని, నేతాజీ యూపీ స్కూల్ చెందిన ఆంజనేయులు, వివేకానం ద, యూపీ స్కూల్‌కు చెందిన మాదన్న, ఆర్‌వీఆర్ పాఠశాలకు చెందిన రమీజాబీ తదితరులకు సన్మా నించి వారి సేవలను కొనియాడారు. ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్, మేయర్ బీవై.రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పుల్లయ్య, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జయహో చంద్రయాన్- 3' పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న సాహితీవేత్తలు

పెద్దకడబూరు: మండల పరిధిలోని కంబదహాళ్ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యా యుడిగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్య వేత్త, బాలబంధు గద్వాల సోమన్న రచించిన 41వ పుస్తకం 'జయహో చంద్రయాన్ – 3' బాలగేయాల సంపుటి పుస్తకాన్ని ఆదివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా గద్వాల సోమన్న మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ఏఎస్.రావ్ నగర్‌లోని కినరా గ్రాండ్ హోటల్‌లో విశ్రాంత ఫారెస్ట్ అధికారి ఏఎల్.కృ ష్ణారెడ్డి, విశ్రాంత భూగర్భ శాఖ డైరెక్టర్ డాక్టర్ వి.డి. రాజగోపాల్, గంటా మనోహర్‌రెడ్డి, విశ్రాంత వాణి జ్య పన్నుల శాఖ అధికారి గందె సోమశంకర్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. బాలసాహిత్యంలో సోమన్న అందించిన సేవలను అతిథులు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. కవులు, ఉపాధ్యాయులు, కళాకారులు డి.కేశవయ్య, ఆరెకటిక నాగేశ్వరరావు, రవీంద్రబాబు, శ్రీపాద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలు

ఆదోనిఅర్బన్: పట్టణ శివారులోని తిరుమలనగర్ సమీపంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బైకుపై వస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు వారిని ప్రభుత్వ ఏరియా ఆస్ప త్రికి తరలించారు. బాధితులు ట్రాఫిక్ పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన జిలానీబాషా, ఆయన కుమార్తె, కుమారుడు ఎమ్మిగనూరు మండలం గుడేకల్ గ్రామం లో పెళ్లి చూసుకొని తిరుగు ప్రయాణంలో ఆదోని వైపు వస్తుండగా పట్టణ శివారు తిరుమలనగర్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆ ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

రైతులకు న్యాయం చేస్తాం

మద్దికెర: రెవెన్యూ రికార్డుల్లో ఎండోమెంట్ భూములుగా నమోదై ఇబ్బందులు పడుతున్న రైతులకు న్యాయం చేస్తామని దేవాలయ చైర్మన్ దస్తగిరి గౌడ్, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆది వారం మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన రైతులు స్థానిక కార్యాలయంలో ఆయన్ను కలిసి సమస్యను వివరించారు. రైతులు హరి, రంగస్వామి, రామాంజులు మాట్లాడు తూ.. గ్రామంలో 30 మంది రైతులకు చెందిన 200 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో దేవాలయ భూములుగా తప్పుగా నమోదు కావడంతో రెం డేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని వివరించారు. చైర్మన్, ఈఓ స్పందిస్తూ ఈ విషయాన్ని దేవాలయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.